# అరాచక పాలనకు అంతం

**- నారా భువనేశ్వరీ**



టేకుమందలో మృతి చెందిన గోవిందప్ప భార్యకు చెక్కు అందజేస్తున్న నారా భువనేశ్వరీ

బంగారుపాళ్యం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:
రాష్ట్రంలో రోజు రోజుకు పెరుగుతున్న దౌర్జన్యాలు, ఆరాచక పాలనకు అంతిమ గడియలు దగ్గర పడ్డాయని జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరీ అన్నారు. గురువారం రాత్రి నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా మండలంలోని టేకుమంద గ్రామంకు ఆమె విచ్చేశారు. చంద్రబాబునాయుడు జైలులో వున్న సమయంలో బెయిలు రానందువల్ల గ్రామంకు చెందిన వరిగిపల్లి గోవిందయ్య మనస్థాపం చెంది మృతి చెందాడు. మృతుడి కుటుంబంను భువనేశ్వరీ పరామర్శించి గోవిందప్ప చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా మృతుడి భార్య జయమ్మకు 3 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి భువనేశ్వరీ మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు బనాయించి ప్రభుత్వం జైలులో పెట్టించిందని ఆరోపించారు. ఆ సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా చంద్రబాబునాయుడుకు ప్రజలు పూర్తి మద్దతు అందించారని ముఖ్యంగా మహిళలు తమ కుటుంబానికి మనోధైర్యం కల్పించారన్నారు. చంద్రబాబునాయుడు జైలులో వున్న సమయంలో తీవ్ర మనస్థాపంకు గురై రాష్ట్ర వ్యాప్తంగా 206 మంది మృతి చెందారని వారి కుటుంబాలను ఆదుకోవాలనే లక్ష్యంతో ప్రతి బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే టేకుమంద గ్రామంకు విచ్చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఆరాచకాలు, దౌర్జన్యాలు పెరిగిపోయాయని దుయ్యపట్టారు. ఈ ఆరాచక పాలనను అంతం చేయాలంటే ప్రజలు సమిష్టిగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అమరావతి రాజధాని కోసం రైతులు 33 వేల ఎకరాల భూమిని ఉచితంగా ఇస్తే ప్రస్తుత ప్రభుత్వం రాజధాని ఆశలపై నీళ్ళు చల్లిందని ఎద్దేవా చేశారు. అనంతరం గ్రామంలో ఇటీవల వైకాపా నాయకుల దాడిలో చూపు కోల్పోయిన హంసవేణిని నారా భువనేశ్వరీ పరామర్శించారు. ఆధైర్యమొద్దు పార్టీ అన్ని విధాల ఆదుకొంటుందని ఆమెకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అమరనాథరెడ్డి, ఎమ్మెల్సీ అనురాధ, పూతలపట్టు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జీ డాక్టర్ మురళీమోహన్, మండల టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు ఎన్‌పి జయప్రకాష్, జనార్ధన్ గౌడు, మాజీ ఎంపిపి సుచిత్ర, పార్టీమెంటు టిడిపి కార్యదర్శి కోదండయాదవ్, జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు కోకా ప్రకాష్‌నాయుడు, నాయకులు కమలనాథరెడ్డి, చిరంజీవి, మణి, లోకనాథనాయుడు, హేమచంద్రనాయుడు, ఎగ్గిడి భాస్కర్, కవి, జాకీర్, నాసిర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి - చిత్తూరు



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



## జిల్లా కలెక్టర్‌చే సిఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలన

శాంతిపురం/రామకుప్పం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



ఈనెల 26న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శాంతిపురం, రామకుప్పం మండలాల్లో పర్యటి ంచనున్నారు. ఈనేపథ్యంలో గురువారం జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ సిఎం పర్యటన ఏర్పాట్లను ఎంపి రెడ్డెప్పతో కలసి పరిశీలించారు. రామకుప్పం మండలం రాజు పేటలో హెలిప్యాడ్, శాంతిపురం మండలం గుండిశెట్టిపల్లి వద్ద హెలి ప్యాడ్, బహిరంగ సభ, పార్కింగ్ ఏర్పాట్ల పనులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. కలెక్టర్ వెంట రెస్కో ఛైర్మన్ సెంధిల్‌కుమార్, కుప్పం డిఎస్పీ శ్రీనాథ్, ఆర్అండ్‌బి ఎస్ఇ ఉమామహేశ్వర్‌రెడ్డి, మండల అధికారులు పాల్గొన్నారు.

# అయితే వీరు...లేకుంటే వారు...!



## చిత్తూరులో రెడ్డి, బలిజ సామాజిక వర్గాలవారే ఎమ్మెల్యేలు

### నాలుగు దశాబ్ధాలుగా ఇదే తీరు- బలిజ సామాజిక వర్గం వైపు దేశం చూపు

చిత్తూరు, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:
గత నాలుగు దశాబ్ధాలుగా చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఆ రెండు ప్రధాన సామాజిక వర్గాల వారే ఎమ్మెల్యేలుగా ఎన్నికవుతున్నారు. అయితే రెడ్డి, లేదా బలిజ సామాజిక వర్గ అభ్యర్థుల మధ్య గత 40 ఏళ్ళుగా ఎన్నికల పోరు జరుగుతోంది. ఈ 40 ఏళ్ళలో తెలుగుదేశం అధిష్టానం రెండు సార్లు కమ్మ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులను ఎన్నికల బరిలో నిలబెట్టినా ఫలితం లేకపోయింది. 1989 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సి.హరిప్రసాద్‌కు అభ్యర్థిత్వం ఖరారు చేయగా ఆయనపై ఎమ్మెల్యేగా సికె బాబు విజయం సాధించారు. అలాగే 2009 అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం అధిష్టానం మరోసారి అదే సామాజిక వర్గానికి చెందిన బాలాజీని ఎన్నికల బరిలో నిలబెట్టిcది, ఆ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి బాలాజీ కేవలం 30 వేల ఓట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పాటైనప్పటి నుండి 1985 అసెంబ్లీ ఎన్నికల ముందు వరకు ఇక్కడ కమ్మ సామాజిక వర్గ అభ్యర్థుల హవా వుండేది. రాష్ట్రంలో నందమూరి తారకరామారావు 1983లో తెలుగుదేశం పార్టీని స్థాపించినప్పటి నుండి ఒక్క 1983 ఎన్నికల్లో మాత్రమే ఇక్కడి నుండి తెలుగుదేశం అభ్యర్థిగా ఎన్‌పి ఝాన్సీలక్ష్మీ పోటీ చేసి విజయం సాధించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావానికి మునుపు 1978 అసెంబ్లీ ఎన్నికల్లో కమ్మ సామాజిక వర్గానికి చెందిన ఎన్‌పి వెంకటేశ్వర చౌదరి,1972లోఅదేసామాజిక వర్గానికి చెందిన డి.ఆంజ నేయులు నాయుడులుచిత్తూరునుండిఎమ్మెల్యేలుగాప్రాతినిధ్యం వహించారు. 1983 ఎన్నికలను మినహాయిస్తే ఇప్పటి వరకు జరిగిన ప్రతి అసెంబ్లీ ఎన్నికల్లో కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారు ఇక్కడి నుండి విజయం సాధించిన దాఖలాలు లేవు. చిత్తూరు నియోజకవర్గ పరిధిలో బలిజ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు ఎక్కువగా వుండటంతో తెలుగుదేశం అధిష్టానం సైతం చిత్తూరు అభ్యర్థిత్వాన్ని ఆ సామాజికవర్గానికి చెందిన వారికి కేటాయించడం అనవాయితీగా మారింది. తెలుగుదేశం అధిష్టానం 1994 అసెంబ్లీ ఎన్నికల నుండి చిత్తూరు స్థానంను బలిజ సామాజిక వర్గానికి చెందిన వారికి కేటాయిస్తోంది. 1994, 1999 ఎన్నికల్లో ఇక్కడి నుండి తెలుగుదేశం తరపున బలిజ సామాజిక వర్గానికి చెందిన ఎస్ మనోహర్ ఇక్కడి నుండి పోటీ చేసి ఓటమి పాలు కాగా కాంగ్రెస్ పార్టీ నుండి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన సికె బాబు ఎమ్మెల్యేఅయ్యారు. 2004 అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడి నుండి బలిజ సామాజిక వర్గానికి చెందిన ఎఎస్‌మనోహర్ మరోసారి తెలుగుదేశం అభ్యర్థిగాపోటీ చేసి ఎమ్మెల్యే అయ్యారు. ఆ తరువాత 2009 ఎన్నికల్లో రాష్ట్రంలో ప్రజారాజ్యం ఆవిర్భవించడంతో చిత్తూరులో త్రిముఖ పోటీ జరిగింది. ఈ ఎన్నికల్లో ప్రజారాజ్యం తరపున బలిజ సామాజిక వర్గానికి చెందిన ఆరణి శ్రీనివాసులు, తెలుగుదేశం అభ్యర్థిగా కమ్మ సామాజిక వర్గానికి చెందిన బాలాజీ, కాంగ్రెస్ నుండి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన సికె బాబు పోటీ చేశారు. ఈ పోటీలో కాంగ్రెస్ అభ్యర్థి సికె బాబు విజయం సాధించి మరోసారి ఎమ్మెల్యే అయ్యారు. ఇక్కడి నుండి తెలుగుదేశం తరపున పోటీ చేసిన కమ్మ సామాజిక వర్గానికి చెందిన బాలాజీ 30 వేల ఓట్లు మాత్రమే సాధించి మూడవ స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. 2014 ఎన్ని కల్లో ఇక్కడి నుండి మరోసారి తెలుగుదేశం తరపున బలిజ సామాజిక వర్గానికి చెందిన డిఎ సత్యప్రభ పోటీ చేసి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అలాగే 2019 అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తూరు నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ తరపున అదే సామాజిక వర్గానికి చెందిన ఆరణి శ్రీనివాసులు పోటీ చేసి భారీ మెజార్టీతో విజయం సాధించారు. త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో సైతం చిత్తూరు స్థానం నుండి ఈ రెండు సామాజిక వర్గాల మధ్య పోటీ నెలకొనే అవకాశాలు కన్పి స్తున్నాయి. అయితే చిత్తూరు నుండి తమ సామాజిక వర్గానికి 40 సంవత్స రాలుగా ప్రాతినిధ్యం లేకపోవడంతో ఈ సారి ఎన్నికల్లో పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడును ఒప్పించి ఎలాగైనా తమ సామాజిక వర్గం అభ్యర్థిని ఖరారు చేయించాలని చిత్తూరులో కమ్మసామాజిక వర్గ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఆర్థికంగా బలం వుండి ప్రజాక్షేత్రంలో ఆరు నెలల క్రితం వరకు కన్పించని వారిని తెరపైకి తీసుకువచ్చి పోటీ చేయించాలని రాజసింహులు అనే దొరబాబు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే అధికార వైకాపా రెడ్డిసామాజిక వర్గ అభ్యర్థిని ఎన్నికల్లో పోటీ చేయడానికి ఖరారు చేయడంతో తెలుగుదేశం అధిష్టానం సైతం నియోకవర్గ గత చరిత్రను పరిశీలించి బలిజ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థిని బరిలో నిలిపే అవకాశం కన్పిస్తోంది. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ అధిష్టానం చిత్తూరు అభ్యర్థి ఎంపికపై ఎలాంటి ప్రామాణికాలు తీసుకొంటుందో వేచి చూడాల్సివుంది.

# తెలుగు గంగ నీటి కోసం రైతుల భగీరథ ప్రయత్నం



గంగ కాలువ నుండి నీటిని పంపింగ్ చేసుకుంటున్న రైతులు, ఎండుముఖం పట్టిన వరి పంట

వెంకటగిరి టౌన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త
వర్షాభావం కారణంగా పంటలు ఎండుముఖం పడుతుండడంతో రైతులు తెలుగు గంగ నీటిని పంపింగ్ చేసుకునేందుకు భగీరథ ప్రయత్నాలు చేస్తున్నారు. చెంతనే తెలుగుగంగ కాలువనీరున్న వినియోగించుకోలేకున్నామని రైతులువాపోతున్నారు. పంటలు చేతికందే దశలో ఎండిపోతున్నట్లు వారు వాపోయారు. తెలుగుగంగ కాలువకు కండలేరు డ్యామ్ నుండి 250 క్యూసెక్కుల నీటిని పంటల

## ఎండుముఖం పడుతున్న పంటలు

సాగుకు తాగునీటి కోసం వైసిపి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి సిఎం జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి విడుదల చేయించారు. తెలుగు గంగ కాలువలో ప్రవహిస్తున్న నీటిని పంటలకు అందించేందుకు రైతులు భగీరథ ప్రయత్నాలు చేస్తున్నారు. తెలుగుగంగ కాల్వకు పైపులుపెట్టి సైబన్ పద్ధతిలో నీటిని పంటలకు అందిస్తున్నారు.

నీటిని అక్రమంగా వినియోగించుకోరాదని తెలుగుగంగ అధికా రులు రైతులు పెట్టినపైపులనుపగలగొట్టి ఇబ్బందులు పెడుతున్నారు. వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి మండలాల్లో వేలాది ఎకరాలు చేతి దశలో ఎండిపోతున్నట్లు రైతులు ఆవేదన చెందారు. వరి పంట ఎండితే నష్టపోతామని వారు తెలిపారు. ఇప్పటికే పంట ఎండుముఖం పట్టిందని రైతులు వాపోయారు. కండలేరు డాం నుండి తెలుగు కాలువకు నీటి విడుదలను పెంచి పంటలు చేతికందే వరకు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

### మరమగ్గాలకు

# విద్యుత్ సుంకం రాయితీ

**మంత్రి రోజా**



మరమగ్గం, ముఖ్యమంత్రికి సమస్య వివరిస్తున్న మంత్రి రోజా ( ఫైల్‌ఫోటో)

పుత్తూరు, నగరి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :
మరమగ్గాలకు విద్యుత్ రాయితీ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసినట్టు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా తెలిపారు. పెరిగిన విద్యుత్ ఛార్జీల వల్ల మరమగ్గాల పరిశ్రమ తీవ్రంగా నష్టపోయే ప్రమాదం వుందని గతంలో ఆమె ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సబ్సిడీ ఇవ్వడం వల్ల పుత్తూరు, నగరి పరిధిలో వున్న వేలాది మరమగ్గాల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందనే ఆమె అభ్యర్ధన మేరకు విద్యుత్ సుంకం ఒక యూనిట్‌కు గతంలో ఒక రూపాయి వుండగా దానిని కేవలం ఆరు పైసలకు తగ్గించారు. దాదాపు ఒక యూనిట్‌కు 94 పైసలు తగ్గిస్తూ ప్రభుత్వం ఆదేశాలిచ్చింది.

**తమిళుల సంక్షేమానికి ప్రాధాన్యత**

ఆంధ్ర రాష్ట్రంలో నివశించే తమిళుల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని వైసిపి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి రోజా తెలిపారు. పక్కనున్న తమిళనాడు రాష్ట్రంలో తమిళులకు అందని పలు పథకాలు ఆంధ్రరాష్ట్రంలో వున్న తమిళులకు అందిస్తున్న ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. మరమగ్గాలను అధికంగా తమిళులే నిర్వహిస్తున్నారని, విద్యుత్ సుంకంలో రాయితీ వల్ల ఆ కుటుంబాలకు మేలు జరుగుతుందని తెలిపారు. గతంలో మరమగ్గాల పరిశ్రమను ఆర్థికంగా ఆదుకునేందుకు గాను విద్యార్థుల యూనిఫారం క్లాస్ నేసే కాంట్రాక్టు ఇప్పించానన్నారు. తమ ప్రభుత్వం అమ్మఒడి, పక్కా ఇళ్లు, ఆరోగ్యశ్రీ, ప్రభుత్వ స్కూళ్ల ఆధునికీకరణ, నెలకు రూ. 3000 పెన్షన్ వంటి సదుపాయాలు అందిస్తోందని వివరించారు.

## శివయ్య సన్నిధిలో జర్మనీదేశానికి చెందిన భక్తులు



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త
ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానానికి జర్మనీ దేశానికి చెందిన ఆరుమంది విదేశీభక్తులు దేవస్థానానికి విచ్చేసి రాహుకేతు పూజలు నిర్వహించుకున్న అనంతరం స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు. వీరికి ఆలయాధికారులు ఆలయంలో శిల్పకళను వివరించారు.

# సాయం కోరి వస్తే నిర్లక్ష్యం చేయవద్దు..!

## చంద్రగిరి పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ మల్లిక గర్గ్



చంద్రగిరి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:
సాయం కోరి పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల నిర్వక్ష్యం చేయవద్దని తిరుపతి జిల్లా ఎస్పీ మల్లిక గర్గ్ అన్నారు. చంద్రగిరి పోలీస్ స్టేషన్‌ను గురువారం ఎస్పీ ఆకస్మిక తనిఖీ చేశారు. చంద్రగిరి సబ్ డివిజన్ ఆర్‌సి పురం, ఎర్రావారిపాళ్యం, భాకరాపేట, పాకాల, తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్లకు సంబంధించి చంద్రగిరి సబ్ డివిజన్ కావడంతో మొదటిసారి ఎస్పీ ఇక్కడికి చేరుకుని నియోజకవర్గ పరిస్థితులు, కేసులు, ఎన్నికల నిర్వహణ, రోడ్డు ప్రమాదాలు, పాత నేరస్థుల బైండోవర్, డాబాలు, హైవే హోటల్స్ వాద్ద వాహనల పార్కింగ్, విజిబుల్ పోలీసింగ్ ద్వారా ఎన్‌ఫోర్స్‌మెంట్ విధులను పెంచడం, ప్రజలతో పోలీసు మర్యాద పూర్వక ప్రవర్తనలపై సుధీర్ఘ సమయం సమీక్షించి, స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఈ మార్గాలలో నేరాల నియంత్రణకు హైవే పెట్రోలింగ్ నిరంతరం నిర్వహించాలన్నారు. డిఎస్పీ శరత్ రాజ్‌కుమార్, సిఐలు రామయ్య, శ్రీకాంత్‌రెడ్డి, మస్తాన్ వల్లీ, ఎస్ఐలు అనిత, చిరంజీవి, జగన్నాధరెడ్డి, షేక్‌షావలీ, నాగేంద్రబాబు, ఈశ్వరయ్య, పాల్గొన్నారు.

## జడ్పీ సిఇఓగా గ్లోరియా బాధ్యతలు స్వీకరణ



చిత్తూరు, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:
జడ్పీ సిఇఓగా గ్లోరియా గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత ఫుల్ అడిషనల్ ఛార్జ్ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి నూతనంగా బదిలీపై వచ్చిన జడ్పీ సిఇఓ గ్లోరియాకు జడ్పీ సిఇఓ ఛాంబర్‌లో బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ప్రస్తుత జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిఇఓ గ్లోరియాకు పుష్పగుచ్చం అందించారు. అలాగే జడ్పీ కార్యాలయ ఎఓలు, సిబ్బంది జడ్పీ సిఇఓగా బాధ్యతలు స్వీకరించిన గ్లోరియాను మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

### 29 నుండి కళ్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలు



చంద్రగిరి ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:
శ్రీకల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో గురువారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా నిర్వహించారు. ఈ నెల 29 నుండి మార్చి 8 వరకు స్వామి వారి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. సంప్రదాయాన్ని అనుసరించి ఆలయ శుద్ధి గావించారు. ఇందులో భాగంగా ఆలయ అర్చకులు స్వామి వారిని వేకువజామున సుప్రభాత సేవతో మేల్కొలిపి కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండి 10.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. కాగా తిరుపతికి చెందిన మణి 2 పరదాలను, 2 కురాళాలను విరాళమిచ్చారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆయన ఆలయానికి ఈ విరాళాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ యం.గోపినాద్, సూపరింటెండెంట్ నర్రా ముని చెంగల్రాయులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్ రెడ్డి, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# తిరుపతి పుట్టిన రోజు పండుగను ఘనంగా జరుపుకుందాం

## టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి



తిరుపతి కార్పొరేషన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త
తిరుపతి 894వ పుట్టిన రోజు పండుగ ఈ నెల 24వ తేది శనివారం ఘనంగా జరుపుకుందామని టిటిడి చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, మేయర్ డాక్టర్ శిరిష, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణతో కలిసి గురువారం ఆహ్వాన పత్రాలను ప్రజలకి అందజేసారు. స్వయంగా తన చేతులతో ఫ్లెక్సీ కట్టి పురప్రజలకు ఆహ్వానం చాటారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 24వ తేది తిరుపతి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రపంచంలో మనుషులు, జంతువులకు మాత్రమే పుట్టిన రోజు పండగలు నిర్వహించుకునే పరిస్థితి ఉందని, ప్రాంతాలకు పుట్టిన రోజులు లేవని, కానీ వెంకటేశ్వర స్వామి వెలసిన మన తిరుపతికి మాత్రమే పుట్టిన రోజు ఉందన్నారు. జగద్గురు రామానుజాచార్యులు వారి అమృత హస్తాలతో తిరుపతికి ఈనెల 24న శంకుస్థాపన చేశారని తెలిపారు. తిరుమల అర్చకుల కోసమే ఏర్పాటు చేసిన తిరుపతికి అప్పట్లో గోవింద రాజపురం నామకరణ చేశారని చెప్పారు. ఇందుకు చారిత్రక ఆధారాలు ఉన్నాయన్నారు. గత రెండేళ్ళుగా తిరుపతి పుట్టిన రోజు పండగను వైభవంగా నిర్వహిస్తున్నామని ఈ సారి కూడా మరింత గొప్పగా నిర్వహించతలపెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, కార్పొరేటర్లు శేఖర్ రెడ్డి,కోటూరు ఆంజినేయులు, నాయకులు తొండమనాటి వెంకటేష్ రెడ్డి, ఉదయ్ వంశీ, కట్టా గోపి యాదవ్, బస్వా బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో ప్రబలుతున్న విషజ్వరాలు ....

**పట్టించుకోని అధికారులు**
**ప్రైవేట్ ఆసుపత్రుల చుట్టూ జనం పరుగులు**

నాయుడుపేట టౌన్ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ;
మండలంలోని పలుగ్రామాల్లో విషజ్వరాలు ప్రబలి ప్రజలు అవస్థలు పడుతున్నా సంబంధిత వైద్యఆరోగ్యశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. మండలంలోని అన్నమేడు, మర్లపల్లి, పుదూరు, పండ్లూరు, మేనకూరు, ద్వారకాపురం, కాపులూరు, తదితరగ్రామాల్లో ప్రజలు విషజ్వరాలు, జలుబు, తల నొప్పులతో ప్రజలు అల్లాడిపోతున్నారు. అదేవిధంగా దొరవారిసత్రం మండలం నేలపట్టులో కూడా ప్రతి ఇంటిలో విషజ్వరాలతో బాధపడుతున్నారు. గతకొంత కాలంనుండి వాతావరణంలో మార్పులు చోటుచేసుకోవడం గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించి సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. జ్వరపీడితులు నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలకు వెళ్ళితే అక్కడ సిబ్బంది సరిగా పట్టించుకోవడమేగాక, అక్కడ ఇచ్చే మందులకు జ్వరాలు తగ్గకపోవడంతో ప్రైవేటు వైద్యశాలల చుట్టూ పరుగులు తీస్తున్నారు. ప్రవేటు ఆసు పత్రులలో రక్తపరీక్షల పేర్లుతో వేలకువేలు వసూళ్ళు చేస్తున్నారని పేదలు ఆవేదన చెందుతున్నారు. నాయుడుపేటలో ఏఆసుపత్రిలో చూసినా జ్వరపీడుతులే కన పడుతున్నారు. ఇప్పటికైనా జిల్లావైద్యఆరోగ్య శాఖఅధికారులు స్పందించి గ్రామాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటుచేసి విషజ్వరాలు తగ్గుముఖం పట్టేదాకా వైద్యశిబిరాలు నిర్వహించాలని కోరుతున్నారు.

## పొర్లు దండాలతో రోడ్డుపై నిరసన



పొర్లుదండాలు పెడుతున్న కార్మికులు

ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఒప్పంద సేవలు కింద పని చేస్తున్న వర్కర్లకు కనీస వేతనం పెంచా లని కోరుతూ అగ్రికల్చర్ కళాశాల వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు ఎర్రటి ఎండలో నడిరోడ్డు పొర్లుదండాలు పెడుతూ నిరసన తెలుపుతున్న కార్మికులు తిరుపతి క్రీడ, ప్రభాతవార్త

## కార్యకర్తలు కష్టాల్లో ఉంటే ఎంత దూరమైనా వెళతా...

**-నిజం గెలవాలిలో నారా భువనేశ్వరి**



ఐరాల, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: పార్టీ కార్యకర్తలు నాబిడ్డలు...వారు కష్టాల్లో వుంటే వారికి అండగా నిలబడేందుకు ఎంత దూరమైనా వెళతానని నారా భువనేశ్వరి అన్నారు. గురువారం నిజం గెలవాలి కార్యక్రమంను పూతలపట్టు నియోజకవర్గంలో నిర్వహించారు. ఈసందర్భంగా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను తట్టుకోలేక మృతి చెందిన ఐరాల మండలం చింతగుబ్బలపల్లె గ్రామానికి చెందిన జయప్రకాష్ కుటుంబాన్ని ఆమె పరామర్శించి 3 లక్షల రూపాయల ఆర్థికసాయం చెక్‌ను అందజేశారు. అలాగే జయప్రకాష్ కుటుంబసభ్యులతో మాట్లాడి వారి కష్టాలను అడిగి తెలుసు కున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను తట్టుకోలేక మృతి చెందిన చింతగుబ్బలపల్లె గ్రామానికి చెందిన జయప్రకాష్ కుటుంబానికి టీడీపీ పార్టీ అండగా వుంటూ అన్ని విధాలా ఆదుకుంటామని నారా భువనేశ్వరి భరోసా ఇచ్చారు. నిజం గెలవాలి కార్యక్రమం భాగంగా చింతగుబ్బలపల్లెకు వచ్చేందుకు పాటూరుకు చేరుకున్న నారా భువనేశ్వరికి పూతలపట్టు నియోజకవర్గ టీడీపీ,జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళీమోహన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్దఎత్తున హాజరై ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ,ఐరాల, తవణంపల్లె, పూతలపట్టు, యాదమరి మండల టీడీపీ అధ్యక్షులు గిరిధర్‌బాబు, దిలీప్‌నాయుడు, దొరబాబు చౌదరి, మొరార్జి యాదవ్, రాష్ట్ర కార్యనిర్వహన కార్యదర్శి గురుజాల సందీప్‌నాయుడు, కాణిపాకం ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు, మాజీ జడ్పీటీసీ ఎం.లత, నాయకులు కాణిపాకం మధుసూధన్‌రావు, కార్జాల అరుణ, హరిబాబు నాయుడులతో పాటు నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దొంగ ఓట్లు నమోదుపై చర్యలు తీసుకోవాలి

**నగర పాలక కమిషనర్‌కు మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ఫిర్యాదు**



తిరుపతి కార్పొరేషన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : దొంగ ఓట్లు నమోదుపై చర్యలు తీసుకోవాలని నగర పాలక కమిషనర్ అతిధి సింగ్‌కు మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ఫిర్యాదు చేసారు. తిరుపతి నియోజకవర్గంలోని మహిళా సంఘాలు, తిరుపతి లోని ఇతర మహిళా సంఘాలు బలిజ సామాజిక కులస్తులు అధికంగా ఉన్నారని, 2024 అసెంబ్లీ ఎన్నికల్లో అధికార వైసిపికి బలిజ ఓటర్ల సమస్య ఎదురవుతుందని, మహిళా సంఘాల నుంచి బలిజ కులస్థుల వ్యక్తిగత వివరాలను సేకరిస్తున్నారు. దీనిపై వెంటనే విచారించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని, బిఎల్‌ఎలు గతంలో 2023 ఓటరు జాబితా హౌస్ టు హౌస్ వెరిఫికేషన్‌లో గుర్తించినటువంటి తప్పుల తడకలుగా ఉన్న జాబితాపైన 2024 డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో తొలగించలేదు విషయమై తిరుపతి నియోజకవర్గంలో 7,8,9 పోలింగ్ బూతులలో బిఎల్‌ఎలు 10 రోజుల పాటు ఇంటింటికి తిరిగి గుర్తించినటువంటి డెత్ ఓటర్లు, డబుల్ ఎంట్రీలు, ఫేక్ ఓటర్లు, ఆప్సెంటీ ఓటర్లు, షిఫ్టింగ్ ఓటర్లు, అడ్రస్సులు లేని ఓటర్లు, దొంగ ఓట్లు రేయింబవళ్లు కష్టపడి గుర్తించిన ఈ ఓటర్లను 2024 డ్రాఫ్ట్‌లో జంబ్లింగ్ సీరియల్ నెంబర్లను, అలాగే పై తెలిపినటువంటి ఓటర్లను తొలగించకుండా 2024 డ్రాఫ్ట్‌లో మేము గుర్తించలేని విధంగా గందరగోళంలోని నెట్టడానికి ఈ ఎన్నికల అధికరులు ఈ విధంగా ముద్రించడం జరిగిందన్నారు. అలాంటి వారు డివిజన్లలో ఆన్ ఐడెంటిఫైడ్ ఓటర్లు దాదాపు 200 – 300 మంది ఉన్నారు. వాటి వివరాలను గురించి విచారించగా బిఎల్‌ఓ నుండి సరైన సమాధానం రావడం లేదు. కనుక తమరు వాటి గురించి తమరు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆర్‌సి మునికృష్ణ, వూకా విజయ్ కుమార్, జెబి శ్రీనివాస్, రజనీకాంత్ నాయుడు, రఘు, తిరుపతి టిడిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## తిరుపతి బెస్ట్ రాజధాని : చింతామోహన్

పుత్తూరురూరల్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: అమరావతి విశాఖపట్నం కంటే తిరుపతి బెస్ట్ రాజధాని అవుతుందని కేంద్ర మాజీ మంత్రి డా. చింతామోహన్ అన్నారు. గురువారం పుత్తూరు రైల్వేస్టేషన్ వద్ద కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు తిరుపతి రాజధాని కోసం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ మాట్లాడుతూ 1953లో రావాల్సిన రాజధాని తిరుపతికి రాకుండా ఆనాటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి అడ్డుకున్నారని తెలిపారు. 1956లో మరోసారి తిరుపతికి అన్యాయం చేస్తూ హైదరాబాద్‌కి తరలించారని పేర్కొన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చంద్రబాబునాయుడు ఏకపక్షంగా తుళ్లూరుకు రాజధాని తీసుకెళ్లారని విమర్శించారు. రాయలసీమ బిడ్డలైన జగన్ చంద్రబాబు ఇద్దరు ఒకరు అమరావతి అంటే మరొకరు వైజాగ్ అంటున్నారని ఈ ఇద్దరు రాయలసీమ ద్రోహులుగా చరిత్రలో నిలిచిపోతారని విమర్శించారు. తిరుపతి రాజధాని కోసం గ్రామ గ్రామాన ఊరు ఊరు తిరిగి ప్రజా చైతన్యం తీసుకొస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భాస్కర్, చిరంజీవి, తేజోవతి, సింధుజ, పరదేశి, తదితరులు పాల్గొన్నారు.

## ఐక్య చాటుదాం.. హక్కును సాధిద్దాం!

**బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశవశంకర్రావు పిలుపు**



తిరుపతి హెల్త్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : రాబోయే ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు బిసిలకు సీట్లు కేటాయించి ఆదరించాల్సిన అవసరం ఉందని ఈమేరకు బీసీలంతా ఐక్యతతో ముందడుగు వేసి హక్కులు సాధనతో అభివృద్ధి పథంలో పయనించేందుకు సంయుద్ధం కావాలని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశవశంకర్రావు పిలుపునిచ్చారు. బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కె.నాగరాజ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం ఓ ప్రైవేటు కళ్యాణమండపంలో బిసిల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రసంగించారు. పెత్తందారుల ఆధిపత్యంలో అనైక్యతతో బిసిలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో వెనుకబాటు తనానికి గురైతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్, బిసి విద్యార్థి సంఘ నేత వాసు, ఉపాధ్యక్షుడు మధు మార్గాచారి, రాయలసీమ కోఆర్డినేటర్ జ్ఞాన జగదీష్, బిసి సంఘర్షణ సమితి నేత బుసగాని లక్ష్మీమయ్య, విశ్వబ్రాహ్మణ సంఘనేత ఉమాపతి, ఈడిగ సంఘ నేత నారాయణస్వామి గౌడ్, దేవాంగ సంఘ నేత గిరిప్రసాద్, మహిళా అధ్యక్షురాలు యశోద, యువజన విభాగం నేత శ్రీనివాసులు, బిసిలు పాల్గొన్నారు.

## నగరపాలక ప్రాథమిక పాఠశాలలో డిజి లాకర్లు



తిరుపతి,ఫిబ్రవరి 22ప్రభాతవార్త: డిజిలాకర్ ప్రత్యేక ఆన్‌లైన్ ఆధారిత సేవను తిరుపతిలోని సరోజినీదేవిరోడ్డులో ఉన్న నగరపాలకసంస్థ ప్రాథమిక పాఠశాలలో ప్రవేశపెట్టారు. డిజిటల్ ఇండియాలో భాగంగా డిజి లాకర్‌ను దేశంలో మొదటిసారి ప్రయోగాత్మకంగా తిరుపతి సమగ్రశిక్షా కమ్యూనిటీ మొబైలైజ్ అధికారి సురేష్ ప్రాథమిక పాఠశాలలో ప్రారంభించారు. ఇందులో విద్యార్థులు తమ సర్టిఫికెట్లు, మార్క్‌లిస్టు,ఐడి కార్డులు, ముఖ్యమైన పత్రాలు భద్రపరచుకోవడానికి ఈ లాకర్లు ఉపయోగపడతాయి. ప్రపంచంలో ఎక్కడైనా విద్యార్థులు తమ పత్రాలను డిజిలాకర్లలో ఆన్‌లైన్‌లో సమర్పించే అవకాశం ఉంటుంది. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని శారదాదేవి, ఉపాధ్యాయులు వాసవి, చక్రధర్, సూర్యకుమారి, విద్యార్థులు తల్లిదండ్రులు, సిఆర్‌పిలు ఆశ, శాలిని, వేణు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మ్యాజిక్‌లో మేటి ఎంఎస్ రెడ్డి



సూళ్లూరుపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : సూళ్లూరుపేటలో నివసిస్తున్న ఎంఎస్ రెడ్డి చిన్నతనం నుంచి మ్యాజిక్ కళపై ఉన్న మక్కువతో ప్రొఫెసర్ బివి పట్టాభిరామ్ ఏకలవ్య శిష్యునిగా మ్యాజిక్ కళను అభ్యసించి ప్రస్తుతం మేటిగా తయారయ్యారు. తన మ్యాజిక్ కళ ప్రదర్శనను కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రపంచ మ్యాజిక్ దినోత్సవాన్ని పురస్క రించుకొని ఎంఎస్ రెడ్డి గురువారం విలేకరులతో మాట్లాడుతూ తాను మ్యాజిక్ కళను కేవలం సంపాదనపరంగా కాకుండా సమాజానికి తనవంతు సేవ చేయాలన్న లక్ష్యంతో నేర్చుకున్నానని తెలిపారు. ఎయిడ్స్‌పై అవగాహన, రక్తదాన ఆవశ్యకత, మూఢ నమ్మకాలపై ప్రజల్లో ఉన్నఅపోహలను తొలగించేందుకు మ్యా జిక్‌కళతో ప్రజలను చైతన్యపరిచేందుకు ప్రయత్నిస్తున్నానని చెప్పారు. మ్యాజిక్ కళను గత 25 సంవత్సరాలుగా తాను కొనసాగిస్తూరాష్ట్రస్థాయిలో పురస్కారా లను అందుకున్నానన్నారు. బొంబాయి ఉగాది పురస్కారంతో పాటు ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో అనేక పురస్కారాలు అందుకున్నానని తెలిపారు.దివంగత అక్కినేనినాగేశ్వరరావు నుంచి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, డాక్టర్‌సి.నారాయణరెడ్డి, మెగాస్టార్ చిరంజీవి, ఇతర ప్రము ఖులవద్ద నుంచి సన్మానాలతో పాటు పురస్కారాలు అందుకున్నానన్నారు. ప్రపంచ మ్యాజిక్ దినోత్సవంసందర్భంగా తన ప్రదర్శన ప్రజలను చైతన్య పరిస్తే తనకు సంతోషమని ఆయన చెప్పారు.

# అన్ని ఏకగ్రీవాలే...సమావేశానికి డుమ్మా కొట్టిన సభ్యులు

## 46 మంది సర్పంచ్‌లు, 15 ఎంపీటీసీలు... అయినా 9 మందే హాజరు



శ్రీకాళహస్తిరూరల్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కీలకమైన మండలం శ్రీకాళహస్తి. ఈ మండలంలో 46 పంచాయతీలు, 15 ఎంపిటిసి స్థానాలు పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డాయి. గురువారం మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి అధికారులు సమాచారం పంపారు. మధ్యాహ్నం 3గంటలకు మండల అభివృద్ధి కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. అధికారులు రెండు గంటలు నిరీక్షించినా కోరం లేక వెనుదిరగాల్సి వచ్చింది. ఏకగ్రీవంగా అధికారపార్టీ అన్ని స్థానాలు దక్కించుకున్నా మొక్కుబడిగా జరిగిన సర్వసభ్య సమావేశానికి కూడా గురువారం జరిగిన సమావేశం కోరం లేకపోవడం గమనించదగ్గ విషయం. 15మంది ఎంపిటిసిలకు గాను నలుగురు , 35మంది సర్పంచ్‌లకు గాను 5మంది హాజరయ్యారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే మండలా ధ్యక్షురాలు పారిసంపూర్ణమ్మ హాజరుకాకపోవడం చర్చనీయాంశంగా మారింది.

**ఎందుకిలా జరిగింది..**

46మంది సర్పంచ్‌లకు గాను 35మందిని నాయకులు ఏకగ్రీవంగా ఎంపికచేయగా 11మంది కోర్టు కెళ్ళారు. సమావేశాలు జరగకపోవడానికి కారణాలు సర్పంచ్‌లు దిష్టిబొమ్మలు కావడం. ఎంతో ఆశతో గ్రామ సర్పంచ్ అయిన వారికి కేంద్రప్రభుత్వం మంజూరు చేసిన నిధులు కూడా రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ బిల్లులకు సర్దుబాటు చేయడం గ్రామాల్లో పరిపాలనను రాష్ట్ర ప్రభుత్వం ప్రజాప్రతినిధుల ద్వారా కాకుండా వాలంటీర్లు సచివాలయ సిబ్బంది ద్వారా నిర్వహించడంతో సర్పంచ్‌లను పట్టించుకునే దిక్కులేదు. గ్రామాల్లో గతులపడ్డ రోడ్డుకు అతుకులు కూడా వేయలేని పరిస్థితి ఆరిన వీధి దీపాలను ఏళ్ళు గడచినా వెలిగించలేని పరిస్థితి. మంచినీటిని అందిద్దామని క్లోరినేషన్ చేయాలన్నా పైసలు లేని పరిస్థితి. మండల సమావేశాల్లో సమస్యలపై చర్చించడానికి అధికారపార్టీ ప్రతినిధులు కాబట్టి అడ్డంకి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రయోజనం లేని సమావేశాలు ఎందుకని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు చేతులెత్తేశారు. సుమారు 50మందికి 9మంది హాజరు కావడం అధికారులే అవాక్కయ్యారు.

## అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు జగనన్నకే సాధ్యం



వెదురుకుప్పం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయడం కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మాత్రమే సాధ్యమయిందని, రెండోసారి ముఖ్యమంత్రిగా జగనన్నను ఆశీర్వదించాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం నారాయణస్వామి కోరారు. మండలంలోని కొమరగుంట సచివాలయం పరిధిలోగల కొమరగుంట దళితవాడకు నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమము రెండు కళ్ళుగా పరిగణలోకి తీసుకుని సమ ప్రాధాన్యత కల్పిస్తూ పథకాలు అమలు చేయడం జగనన్నకే దక్కిందన్నారు. గడప గడపకు సంక్షేమ పథకాలు వాలంటీర్ల వ్యవస్థ ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం ధీర్ఘకాలంగా పరిష్కరంకాని కొమరగుంట దళితవాడకు రోడ్డు వసతి కొరకు 13 లక్షలు మంజూరు చేయించి నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షులు కామసాని పద్మనాభ రెడ్డి, ఎంపీపీ బండి నాగరాణిహేమసుందర్ రెడ్డి, జడ్పీటిసి సభ్యులు చల్లం పాళ్యం సుకుమార్, మండల సర్పంచ్ సంఘం అధ్యక్షురాలు కామసాని భారతి, స్థానిక ఎంపీటీసీ మునిచంద్రా రెడ్డి, సర్పంచ్ ద్రాక్షయాణి,మండల గృహసారధుల కమిటీ అధ్యక్షులు బట్టే సుబ్రమణ్యం, ఎంపిడివో పురుషోత్తం, నాయకులు బొజ్జా రెడ్డి, భీమశంకర్ రెడ్డి,రోసు రెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శివయ్యను దర్శించుకున్న ఎన్టీఆర్ జిల్లా డిఈవో

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయానికి ఎన్టీఆర్ జిల్లా డిఈవో సివి.రేణుకా కుటుంబసమేతంగా విచ్చేశారు. ఆమెకు ఎంఈవో కార్యాలయ ప్రోటోకాల్ అధికారి కెవి.ప్రశాంత్ ఆలయ అధికారులకు సమాచారం అందించి దర్శన ఏర్పాట్లు చేపట్టారు. వీరికి దర్శన అనంతరం దక్షిణామూర్తి సన్నిధి వద్ద స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని అందించి వేదపండితుల ఆశీర్వచనాలను అందించారు.



## ఘనంగా కవలల దినోత్సవం



చిత్తూరురూరల్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: చిత్తూరు నగరం గంగనపల్లి సంసీడ్ క్యాంఫర్డ్ పాఠశాలలో గురువారం అంతర్జా తీయ కవలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈస్ట్, వెస్ట్, నార్త్ బ్రాంచ్ పాఠశాలలో చదువుతున్నకవలల విద్యార్థులందరూ ఒక్క చోట చేరి కనువిందు చేసారు. మూడు విభాగాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు వి,అరుణ్‌కుమార్, భారతిసురేష్, వినోద్ కుమార్, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓపిఎస్ ఇచ్చే వారికే మా ఓట్లు

**- యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు**



చిత్తూరు, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: పాత పెన్షన్ విధానం ఎవరుఅమలు చేస్తే ఈ ఎన్నికల్లో ఉద్యోగ, ఉపాధ్యా యులు వారికి ఓట్లు వేసి గెలిపించుకుంటామని రాష్ట్ర యుటిఎఫ్అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో జరిగిన యుటిఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి గురువారం ఆయనహాజరయ్యారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాతపెన్షన్ఒక్కటే ఉపాధ్యాయ, ఉద్యోగులు, ప్రజలకు మేలు చేస్తుందన్నారు. ఈ మేరకు పాత పెన్షన్ ఏ పార్టీ అయితే అమలు చేస్తామని పక్కా హామీ ఇస్తుందో ఆ పార్టీకి ఓట్లు వేయాలని యుటిఎఫ్ పిలుపు ఇస్తోందన్నారు. రాష్ట్ర యుటిఎఫ్ కార్య దర్శి జివి రమణ మాట్లాడుతూ 14 సంవత్సరాలు పోరాటం చేసి వెట్టిచాకిరి విధానమైన అప్రెంటీస్ విధానాన్ని రద్దు చేయించుకున్నామని, ఇప్పుడు మళ్ళీ 2024 డిఎస్సీలో తిరిగి అప్రెంటీస్ విధానం ప్రవేశపెట్టడం సరికాదన్నారు. జిల్లాయుటిఎఫ్అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.సోమ శేఖర్‌నాయుడు, ఎన్.మణిగండన్‌లు, జిల్లా గౌరవాధ్యక్షుడు పి.సుధాకర్‌రెడ్డి, సహాధ్యక్షుడు పిఆర్ మునిరత్నం, ఎస్.రెహనాబేగం, నాయకులురెడ్డప్ప నాయుడు, దీనావతి, ఎస్‌పి బాషా, ఏకాంబరం, సరిత, పార్థసారధి, ఎంవి రమణ, వంశీకృష్ణ, మునికృష్ణయ్య, రాజేంద్ర, చంద్ర, నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజీవయ్యకు మాతృవియోగం

**- రాజకీయాలకు, వర్గాలకు అతీతంగా ఘనంగా నివాళి**



తడ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : తడ మండలం కాదలూరు సర్పంచ్, రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న కిలివేటి మస్తానమ్మ (79) అనారోగ్యంతో మృతిచెందారు. సూళ్లూరుపేట శాసన సభ్యుడు, మాజీ టిటిడిబోర్డు సభ్యుడు కిలివేటి సంజీవయ్యకు ఈమె మాతృమూర్తి. ఇటీవల కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్న మస్తానమ్మ చెన్నైలో చికిత్స పొంది తిరిగి కాదలూరుకు చేరుకున్న తర్వాత గురువారం తెల్లవారుజామున మృతిచెందారు. సాయంత్రం జరిగిన అంత్యక్రియలలో రాజకీయాలకు అతీతంగా పలువురు పాల్గొన్నారు. ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యతో పాటు ఆయన సతీమణి సుభాషిణి, ఇతర కుటుంబ సభ్యులనుఓదార్చారు. ఉపముఖ్యమంత్రి కె.నారాయణస్వామి, మాజీఎంఎల్‌సి,బీజేపీ నేత వాకాటి నారాయణరెడ్డి, మాజీ ఎంపీ, సూళ్లూరుపేట టిడిపి ఇన్‌ఛార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, పలువురు పార్టీ ప్రముఖులు హాజరయ్యారు.

## విజిలెన్స్ పేరిట అధికారులపై దాడులు సరికాదు



గూడూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : పంచాయతీ రాజ్ ఇంజనీర్లను రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ పేరిట వేధించడం సరికాదని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ డిప్లొమా ఇంజనీర్ల సంఘం గౌరవ అధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల కార్యాలయంలో సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 – 19 సంవత్సరం మధ్యలో రాష్ట్రం మొత్తం పంచాయతీ రాజ్ ఇంజనీర్ల పర్యవేక్షణలో సిమెంట్ రోడ్లు వేశారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు విజిలెన్స్ పేరిట పంచాయతీ రాజ్ ఇంజనీర్లను వేధించడం సరికాదు అన్నారు. పనుల్లో అవకతవకలు జరిగి ఉంటే గుత్తేదారులుకు ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిలును చెల్లించవద్దని తెలిపారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విజిలెన్స్ దాడులను ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ రాజ్ ఇంజనీర్ల సంఘం ఉపాధ్యక్షులు వివి దయాళ్, కోశాధికారి మునికుమార్, డిఈఈలు రామచంద్రయ్య, రవీంద్ర కుమార్, కృష్ణ బాబు, ఏఈఈలు కవిత, వెంకటేశ్వర్లు, ఎలియాజ్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## బోయకొండ గంగమ్మకు రికార్డుస్థాయిలో ఆదాయం

బోయకొండ(చౌడేపల్లి), ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : శక్తిస్వరూపిణి బోయకొండ గంగమ్మకు హుండీ లెక్కింపు ద్వారా రికార్డుస్థాయిలో ఆదాయం సమకూరిందని ఇఓ చంద్రమౌళి తెలిపారు. ఆలయ ఛైర్మన్ నాగరాజరెడ్డి ఆధ్వర్యంలో కొండపై 56రోజులకు గాను లెక్కింపు నిర్వహించామన్నారు. ఈ లెక్కింపులో రూ. 83,18,418ల నగదు, 26గ్రాముల బంగారం, 330గ్రాముల వెండి, వివిధ దేశాలకు చెందిన కరెన్సీని భక్తులు అమ్మవారికి కానుకలుగా సమర్పించారన్నారు. రణభేరీ అమ్మవారి హుండీ ద్వారా రూ. 65,423లు ఆదాయం వచ్చిందన్నారు. ధర్మకర్తల మండలి సభ్యులు రాజేష్, భారతి, హైమావతి, భాస్కర్‌రెడ్డి, బుద్దమ్మ, ఎండోమెంట్ ఇన్స్‌స్పెక్టర్ రవికిరణ్‌కుమార్‌రెడ్డి, ఆలయ అర్చక, అధికార, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎట్టకేలకు స్పీడ్ బ్రేకర్లకు జీబ్రాలైన్లు ఏర్పాటు : 'వార్త'కు స్పందన

తిరుపతిరూరల్, ఫిబ్రవరి22 ప్రభాతవార్త: ముత్యాలరెడ్డి పోలీస్‌స్టేషన్ కూడలి నుండి వైకుంఠపురం ఆర్చి వరకు టిటిడి నూతనంగా ఏర్పాటు చేసిన తారురోడ్డులో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేసారు. కానీ స్పీడ్ బ్రేకర్స్ ఉన్నాయని తెలియజేసే జీబ్రాలైన్స్ ఏర్పాటు చేయడం విస్మరించారు. దీంతో వాహనదారులు ప్రమాదానికి గురైన సంఘటనలు ఉన్నాయి. దీనిపై ఈనెల 12న వార్త దినపత్రికలో స్పీడ్ బ్రేకర్స్ వేసారు....జీబ్రా లైన్స్ మరిచారు! అనే శీర్షిక ప్రచురితమైన విషయం తెల్సిందే. టిటిడి అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటుతో పాటు జీబ్రాలైన్స్ ఏర్పాటుపై చేయడంతో ఆనందం వెల్లబుచ్చుతున్నారు. అలాగే మ్యాన్ హోల్ దగ్గర గుంతలను పైకి లేపి అమర్చితే బాగుంటుందని వాహనచోదకులు అంటున్నారు.

## నారా భువనేశ్వరిని కలసిన డా॥ ఆశాజ్యోతి

**- చిత్తూరు ఎంపి టికెట్ కోరుతూ ప్రొఫైల్ అందజేత !!**



కుప్పం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : తెదేపా అధినేత చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరికి కుప్పంకు చెందిన డా॥ ఆశాజ్యోతి మర్యాదపూర్వక ంగా కలిశారు.ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, పలమనేరు మాజీ ఎమ్మెల్యే ఆంజనేయులు సమక్షంలో తెలుగుదేశం పార్టీ తరపున చిత్తూరు ఎం.పి. టికెట్ ఆశిస్తూ తన ప్రొఫైల్‌ను ఆమె నారా భువనేశ్వరికి అందజేశారు. విద్యావంతురాలైన తాను కుప్పంలోనే నివాసం ఉన్నానని, ప్రజలకు అందుబాటులో ఉంటానని తనకు టికెట్ కేటాయిస్తే తప్పక ఘన విజయం సాధించి తీరుతానని ఆమె నారా భువనేశ్వరితో పేర్కొన్నట్లు సమాచారం. ఇటీవలే తెదేపా అధినేత చంద్రబాబునాయుడును సైతం డా॥ ఆశాజ్యోతి కలసి టికెట్ కోరిన విషయం విదితమే. కాగా డా॥ ఆశాజ్యోతి ప్రముఖ సుప్రీంకోర్టు న్యాయవాది దొడ్ల కిషోర్ కుమార్ ఆశీస్సులతో చిత్తూరు ఎంపి టికెట్‌కు దరఖాస్తు చేసుకున్నారు. కాగా డా॥ ఆశాజ్యోతి చిత్తూరు పార్లమెంటరీ పరిధిలో ఉన్న నాయకులను సైతం వరుసగా కలుస్తూ తనకు మద్దతు పలకాలని కోరుతున్నట్లు సమాచారం. అన్నీ కుదిరితే డా॥ఆశాజ్యోతికి చిత్తూరు ఎంపి టికెట్ ఖరారయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిసింది.

## తెదేపా వైపు సి.ఆర్.మోహన్ చూపు !!

**- ఎమ్మెల్సీ డా॥ కంచర్ల మంతనాలు.. బలోపేతం కానున్న బిసి విభాగం !!**



కుప్పం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: ఏపి రజక స ంక్షేమ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు సి.ఆర్. మోహన్ త్వరలోనే తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకోనున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇప్పటికే సిఆర్ మోహన్‌తో ఎమ్మెల్సీ,సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పలుమార్లు చర్చించారని సమాచారం. ఇటీవలే సిఆర్ మోహన్ తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడును, తాజాగా చంద్ర బాబు సతీమణి నారా భువనేశ్వరిలను సైతం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈయన దర్శక దిగ్గజం దర్శక రత్న, దివంగత దాసరి నారాయణరావు ప్రియశిష్యుడు కావడం విశేషం. గతంలో కాంగ్రెస్ పార్టీలో సైతం పనిచేశారు. కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర, కేంద్ర నాయకులతో సైతం సిఆర్ మోహన్‌కు పరిచయాలు ఉన్నాయి. ప్రత్యేకించి బిసి వర్గానికి చెందిన నేత కావడంతో ఈయన చేరికతో తెదేపా బిసి విభాగం సైతం మరింత బలోపేతం అయ్యే అవకాశాలు ఉన్నాయి. కాగా ఢిల్లీ సుప్రీంకోర్టు న్యాయవాది దొడ్ల కిషోర్‌కుమార్ సిఆర్ మోహన్‌కు సన్నిహితులు కావడం విశేషం. ఈ నేపథ్యంలో సిఆర్ మోహన్ త్వరలోనే తెలుగుదేశం పార్టీలో చేరే అవకాశాలు మెండుగా కన్పిస్తున్నాయి.

## కలెక్టర్‌తో జడ్పీ సిఇఓ గ్లోరియా



చిత్తూరు, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: చిత్తూరు జడ్పీ సిఇఓగా నియమితులైనగ్లోరియా గురువారం కలెక్టర్ సగిలి షన్మో హన్‌ను కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె కలెక్టర్ సగిలి షన్మోహన్‌కు పుష్పగుచ్చం అందించారు. ప్రస్తు తం జడ్పీసిఇఓగా ప్రభాకర్‌రెడ్డి విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ప్రభు త్వం జడ్పీ సిఇఓగా గ్లోరియాను నియమించింది.

## జోష్ నింపడంలో సమన్వయ లోపం

సత్యవేడు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: తెదేపాకు కంచుకోటగా ఉన్న సత్యవేడులో పార్టీ పరిస్థితి ముందుగొయ్యి..వెనుక నుయ్యి అన్నచందంగా మారింది. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి జోష్ నింపడంలో సమన్వయలోపం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రధానంగా ఇక్కడ తెదేపా నుంచి పోటీచేయడానికి ఆశావహుల సంఖ్య ఎక్కువగా ఉండటం కూడా పార్టీకి సమస్యగా మారింది. ఇదిలా ఉండగా తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా డాక్టర్ హెలెన్‌ను ప్రకటించింది. అయితే ఆమె ఆదేశాలను కూడా కొందరు మండల పార్టీ అధ్యక్ష్యులుపట్టించుకోకపోవడం సమస్యగా ఉంది. తమకే టిక్కెట్టు..మావెనుకాలే మీరుండాలి అనే విధంగా ఆయా మండలాల్లో గ్రూపు రాజకీయాలకు తెరలేపే శారు. ఇదికూడా పార్టీకి నష్టాన్ని తీసుకు వస్తోంది. హెలెన్ మరియు ఆమె తల్లి మాజీ ఎమ్మెల్యే హేమలతలు పార్టీ కార్యక్రమాలలో ముందున్నారు. ఇదిలా ఉండగా గతఎన్నికల్లో ఓటమి చవిచూసిన జేడి రాజశేఖర్, తాజాగా టీడీపిలో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్న చందనస్రవంతి, తదితరులు గ్రూపు రాజకీయాలకు తెరలేపేశారు. దీంతో నాయోజకవర్గంలో గందరగోళ పరిస్థితి నెలకొంది.

**శస్త్ర చికిత్సలు చేయాలి :** శుక్రువారం సత్యవేడు నియోజకవర్గం నారాయనవనం మండలం తుంబూరు పర్యటనకు చంద్రబాబుసతీమణి భువనేశ్వరి విచ్చేస్తున్నారు. ఈపర్యటన సంద ర్భంగా అయినా తెదేపాలో నెలకొన్న ఇన్‌ఛార్జ్‌లగోలను సర్దుబాటు చేయాలి. ఆశా వహుల సంఖ్య పెరగడంతోఅదేవేగంతో పార్టీలోగ్రూపు రాజకీయాలు తీవ్రనష్టాన్ని తీసుకొస్తున్న విషయాన్ని గుర్తించి పార్టీ బలోపేతంకు నిర్దిష్టమైన ప్రణాళికలు, అధిష్ఠానం ఆదేశాలుఇవ్వకపోతే సమస్యలు తప్పవని శ్రేణులు భావిస్తున్నారు.

## ఏపిఎస్ ఆర్టీసి వైస్ ఛైర్మన్‌గా మిద్దెలహరి బాధ్యతలు



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఏపిఎస్‌ఆర్టీసి వైస్ ఛైర్మన్‌గా మిద్దెలహరిని నియమించిన విషయం విదితమే. ఈనేపథ్యంలో విజయవాడలోని ఆర్టీసి బస్ భవన్ కేంద్ర కార్యాలయంలో ఆర్టీసి ఎండి, బోర్డు సభ్యుల సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా మిద్దెలహరిని ఆర్టీసి ఛైర్మన్ఏ.మల్లిఖార్జున్‌రెడ్డి, బోర్డు సభ్యుల సమక్షంలో సత్కరించి అభినందించారు. మరికొద్దిరోజుల్లో రాష్ట్ర సిఎం చేతులమీదుగా 200 బస్సులు ప్రారంభిస్తారని, తిరుపతిలో రెండవ బస్టాండు నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించాలని కోరారు.

## శివయ్య సన్నిధిలో పార్లమెంటు కమిటీ సభ్యులు

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : దక్షిణకాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానానికి పార్లమెంటు కమిటీ సభ్యులు డాక్టర్ భగవత్ కిషన్‌రావు కరాద్ దేవస్థానానికి విచ్చేశారు. ఈసందర్భంగా ఆలయన కార్యనిర్వహాణాదికారి ఎస్‌వినాగేశ్వరరావు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మవార్ల ప్రత్యేకదర్శనం అనంతరం మృత్యుంజయస్వామి వద్ద పార్లమెంటు కమిటీ సభ్యులను ఇఓ స్వామివారి శేషవస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అందించారు.